# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు — మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక: 52
30-12-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి


ఎటుచూచినా దోపిళ్లు దహనాలు - హత్యలు హాహాకారాలు - విధ్వంసాలు విషాదాలు

# భయంతో విలవిలలాడిన విజయవాడ!

విజయవాడ శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగా దారుణహత్య, ఆ తదనంతరం మారణహోమాన్ని వర్ణించటం ఎవరి తరమూ కాదు. తెలుగుజాతి చరిత్ర పుటలను రక్తపుమరకలతో మలినంచేసిన ఆ ఘోర, దారుణ, భీకర దుర్ఘటనంతో కోస్తాంధ్ర యుద్ధభూమి ఎట్లా వుంటుందో పుస్తకాల్లో చదవడం తప్ప మన మెవ్వరూ చూడలేదు; కాని ఈనాటి విజయవాడ మహానగర శిధిల స్వరూపాన్ని మించివుండదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

పోలీసుల వేధింపులకు, ప్రత్యర్థుల

## ◄ ఒక ప్రత్యక్ష కథనం ►

మొత్తం పెనుతుపానులో చివురుటాకులాగా వణికిపోయింది. అగ్నిపర్వతంవలె బ్రద్దలైంది. సెగలు పొగలు చిమ్మింది; పట్టపగలే కటిక చీకటి క్రమ్ముకుంది; కట్టలు త్రెంచుకున్న ప్రజల క్రోధావేశాలు మహోద్యమంవలె, ఉప్పెనవలె, దావాగ్నివలె, క్షణాల్లో పల్లెపల్లెనూ, ప్రతి పట్టణాన్ని చుట్టుముట్టి కల్లోలం సృష్టించాయి; రాక్షసుల వికృత విలయ తాండవం చేశాయి; పిశాచాల వికటాట్టహాసాలు వినిపించాయి. రుద్రభూమిని తలపించాయి; యుద్ధభూమిని మరపించింది.

దాడులకు తట్టుకోలేక విసిగిపోయిన మోహనరంగా 22 తేది నుంచి బందర్ రోడ్డులో నిరాహారదీక్షకు దిగాడు. ఆయన ప్రక్కన అనుచరులు దండిగా వున్నా, వారి చేతుల్లో కర్రలుకూడాలేకుండా పెరికి పారేశారు. ఆయనశిబిరం 'నిర్మలహృదయ భవన' ప్రహరీగోడకు ఆనుకుని, గోడ ఎత్తులో కట్టారు. అందులో ఆరడితోపాటు దీక్షలో మరిద్దరు యువకులున్నారు. దానికి కొంచెం ప్రక్కన రోడ్డుపై రిలే దీక్షా శిబిరంలో పదిమంది అనుచరులున్నారు. పందగజాందూరంలోనే రంగా ఇల్లుంది.



అక్కడా అనుచరులున్నారు. అయితే వీరెవరిలోనూ ప్రమాదభీతి లేకపోవడంతో ఆదమరచి నిద్రిస్తుండినారు.

వేకువ 3.30 కి ఒకటోనంబర్ టవున్ బస్సు ఆదారిన మెల్లగా పోయిందట. శిబిరందగ్గర పరిస్థితి అంచనాకు వచ్చి వుంటుందది. పదిహేను నిమిషాల తర్వాత మరిరెండు బస్సులొచ్చాయట; ముందుగా పొగబాంబులు పడ్డాయట; ఆ వెంటనే పాతిక, ముప్పయ్‌మంది కత్తులు కటార్లు పట్టుకుని దిగారట. కొందరు ఆ పొగలోనే శిబిరంపైకిఎక్కి దీక్షిత్ అనే విద్యార్థిని పొడిచారట. అతడు పెట్టిన కేకతో రంగా నిద్రలేచి పరుగెత్తబోయాడట. ఆయితే నాలుగురోజుల నుంచి తిండిలేని నీరసం, నిద్రమత్తు. ఎత్తుగావున్న వేదిక ఆయన్ని అయోమయంలోపెట్టి, కాలుజారి క్రింద పడ్డాడట.

ఒక్కసారి పైనపడి అందినచోటల్లా కత్తుల్తో పొడిచారట. కొందరు రంగాఇంట్లో దూరి బీభత్సం సృష్టించారట. శిబిరంలో నిద్రలోవున్న అనుచరులులేచి కలవెలుసుకొనే లోపలే-ఐదంటే ఐదు నిముషాలలో- హంతకులను ఎక్కించుకొని బస్సులు పారిపోయాయట. ఆవెనుకే రెండు పోలీసు జీపులూ వాటికిరక్షణగా కదిలాయనేవదంతి!

అరగంట గడిచేసరికి హత్యవార్త విజయవాడనగరం మొత్తం గుప్పుమన్నది. ప్రజలు ఆగ్రహంతో భగ్గుమన్నారు. తమ అభిమాన నేతను కోల్పోయామన్న ఆవేశం దావానలంగా అంటుకున్నది. పందలు, వేల సంఖ్యలో జనం ఇళ్ళు వదలి వీధుల్లోకి వచ్చారు. రంగాకు దెబ్బలు తగిలాయని కొందరంటే, చనిపోయాడనికొందరన్నారు. అంతా అయోమయం, గందరగోళం; ఎవరి ముఖాలలోనూ కళలేదు; ప్రతిఒక్కరూ క్రోధంతో కుత కుత ఉడికిపోతూ కన్పిం

-కొరవ 7వ పేజీలో

- మన ఎస్. పి. పూర్ణచంద్రరావు భవనాలు నేలమట్టమైపోయాయి!
- మాగుంటసోదరుల గోడౌన్‌లలో కోటిరూపాయల ఆస్తి దోపిడీచేశారు!


నిప్పో కార్మికుల హక్కుల పోరాటానికి అర్హత పొందడం ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక ప్రయత్నానికి మంచి నిదర్శనం!

నెల్లూరు జిల్లాలోనే పెద్ద పరిశ్రమ అయిన నెల్లూరు నిప్పో ఫ్యాక్టరీ యూనియన్‌కు
జరిగిన ఎన్నికలలో ఐ.ఎన్.టి.యు.సి. కి అనుబంధమైన

ఇండో నేషనల్ ఎంప్లాయీస్ ఆర్గనైజేషన్

కార్మిక నాయకుడు శ్రీ ఎల్.వి. కృష్ణారెడ్డి నేతృత్వంలో ఘనవిజయం సాధించింది.

జిల్లాలోని వేలాది కార్మికుల సేవకు, వారి హక్కుల పోరాటానికి ఐ. ఎన్. టి. యు. సి. జరుపుతున్న నిర్విరామ కృషికి ఈ గెలుపే మంచి సంకేతంగా భావిస్తూ, ఐ.ఎన్. టి. యు. సి. నాయకులను కార్యకర్తలను మనసారా అభినందిస్తున్నాను. మా సంస్థపట్ల ప్రదర్శించిన అభిమానానికి నిప్పో కార్మికులకు కృతజ్ఞతలు తెల్పుతున్నాను. కార్మికులలో నిర్మాణాత్మకమైన చైతన్య ప్రేరణకు ఐ.ఎన్.టి.యు.సి. మరింత కష్టించి పనిచేయగలదని మాట ఇస్తున్నాను.

జె. కె. రెడ్డి
జిల్లా కాంగ్రెస్ కమిటీ కోశాధికారి
నెల్లూరు.



"ధర్మయుద్ధం-లో" డాక్టర్ రాజశేఖర్, రజని

# భారీతనంతో నిర్మాతకు ప్రేక్షకుల గుర్తింపువస్తుందా?

వ్యాపారంకంటే మిన్నగా గ్లామర్ కోసం సినిమారంగ ప్రవేశంచేసిన తిక్కవరపు సుబ్బరామరెడ్డి ఇప్పుడు ఒక పెద్ద గ్లామర్ చిత్ర నిర్మాణమే తలపెట్టాడు. భారత దేశంలోనే పేరొందిన గ్లామర్ నటుడు కమలహాసన్ తో భారీచిత్రం నిర్మిస్తున్నారాయన. చిత్రం భారీతనానికి తగినట్లే డైరెక్టర్‌గాకూడా ఎ. కోదండరామిరెడ్డిని నియమించారట. డబ్బు లెక్కచేసే గత్యం లేని నిర్మాత దొరికితే కోదండరామిరెడ్డి ఆ చిత్రంలో ఎన్ని చమక్కులు సృష్టిస్తారో ప్రత్యేకంగా చెప్పాలా? 1989 చివరలో విడుదలౌతుంది సినిమా!

సినిమాలతో సంపాదించాలనే ఆశ, అవసరంలేని సుబ్బరామరెడ్డిగారు, పూర్తి వ్యాపారాత్మకమైన చిత్రాలు తీయడమెందుకో అర్థంకాదు. ఆయనకు కావలసింది డబ్బు కంటే ముఖ్యంగా పేరు, ప్రచారం! డబ్బు లేదని మేము చెప్పం కాని, అందుకు ఈ వ్యాపారమే చేయాల్సిన అగత్యం ఆయనకు ఏముంది? ఏ సంపన్నుడైనా చేయవలసింది ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండే చిత్రాలు తీయడం. యానాది చిందులకంటే చవుక బారు డ్యూయెట్లుపెట్టి, ముష్టియుద్ధాలు సృష్టించి, అదేసినిమాఅని జనంపైకి తోలే సగటు నిర్మాతలకు ఆయనకు ఏమిటి తేడా?

**తిక్కవరపు సుబ్బరామరెడ్డి, మాగుంట సోదరులు తీయాల్సిన చిత్రాలు ఇవేనా?**

సమకాలీన జీవిత వాస్తవాల చిత్రీకరణ ప్రజలనెట్లా ఆకట్టుకుంటుందో రామోజీరావు చేసిచూపించారు; 'ఈ నాడు' కంటేఅధిక ప్రచారం సంపాదించారు! కళాత్మకవిలువలంటే జనం ఎట్లా పడిచస్తారో విశ్వనాథ్ తీసిచూపించారు. తెలుగుపత్రికలలో ప్రత్యేక గుర్తింపుపొందారు. వ్యాపారంకోసం అసభ్యత, అవాస్తవికతలను పెంచిపోషించవలసిన అగత్యంలేదని వస్తువ్యాపార దర్శకులు బాలచందర్, మణిరత్నమాదులు నిరూపించారు. వారిసినిమాలంటే ప్రేక్షకులకు తెగని అభిమానం! ఈ విషయాలు

—తరువాయి 11వ పేజీలో

## గోపాలరెడ్డికీ ఖర్చు పిచ్చి!

పొదుపుగా, మంచి ప్లానింగ్ తో, ఎక్కడా ఏలోటూ కన్పించకుండా మంచి వ్యాపారచిత్రాలు తీసే ఎస్. గోపాలరెడ్డి కూడా భారీచిత్ర నిర్మాణమనే భ్రమలో పడిపోయారు. ఆయనిప్పుడు తీస్తున్న 'ముద్దులమావయ్య'కు వెనుకాముందు చూడకుండా ఖర్చు పెడుతున్నారట. పాటలు, ఫైటింగులకోసం ఆయన వేస్తున్న సెట్టింగులు కళ్ళు చెదరగొడుతున్నాయంటున్నారు. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించే ఈ చిత్రానికి నెల్లూరు యువ రచయిత శ్రీ వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్ కొన్ని పద్యపులిసే పాటలు వ్రాస్తున్నారు. బాలకృష్ణ, విజయశాంతి నటీనటులు. ఇప్పుడు హిందీ ప్రేక్షకుల పొగిడింతో దేయ దానికి బొంబాయికి తరలివెళ్తున్నారు ★

## మద్రాసు సినిమా వార్తలు

**జగతిపవారి జెయింట్ చిత్రం**

ఒకప్పుడు మంచి చిత్రాలే అందించిన పాత నిర్మాణసంస్థ జగపతి ఆర్ట్ పిక్చర్స్ ఇప్పుడొక జెయింట్ చిత్రం నిర్మిస్తోంది. ఆసంస్థ అధిపతి శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ తన కుమారుడు జగపతిబాబు అరంగేట్రం కోసం నిర్మిస్తున్న ఈ 'సింహస్వప్నం' ఖర్చు కోటిన్నర దాటుతున్నదట. దీనికోసం వేస్తున్న సెట్స్ ఒక్కొక్కటి ఆరేడు లక్షలు చేస్తుందని పరిశ్రమలోని వారి కథనం. ఈ భారీచిత్రం ఫిబ్రవరిలో విడుదలౌతుంది!

**హిందీ సీమలో పరుచూరి బ్రదర్స్**

ఎకసెకెతితో వ్రాసేది కుదిరేటికి తెలియకుండా, ఎడా పెడా సినిమా కథలు, స్క్రీన్ ప్లేలు వ్రాసిపడేస్తూ తెలుగు ప్రేక్షకుల ఓర్పును, సహనాన్ని పరీక్షిస్తున్న ప్రసిద్ధ రచయితలైన పరుచూరి బ్రదర్స్

అన్నిరకాల మందులు, వెటిరినరి, ఫ్యాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభించును.
విచ్చేయండి !
**వివేకా మెడికల్స్**
పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ : 7691

National
# నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘ కాలం మన్నుతుంది.

National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది

# బంద్ గ్రహణం (2 వ పేజీ కొరవ)

కావాలా. యాత్రైనుంచి శాసన సభ్యులతో కూడా. తెలుగుదేశం వారి 'హిట్‌లిస్ట్' లో వున్నారని, రామారావు చేత వెంగళ పడుకోకుంటే రాష్ట్రానికి మోక్షంలేదని ఆయన అంటుగొంటుకుంటారా. చివర్లైన రేపుకాలలో. దుమ్మెత్తిపోసారు. తదుపరి గిరి శాసన సభ్యుడు శ్రీ ఎం. రాజమోహన రెడ్డి రామారావు హింసిస్తూపాలనకొనసాగిస్తాడని వివరించారు, తెలుగుదేశం ప్రభుత్వం పతనమయ్యేవరకు అవిశ్రాంతంగాపోరాడాలని శ్రీ కె.వి.రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీ ఆనం వివేకరెడ్డి మాట్లాడుతూ ఒక్క మోహనరంగాను హతమారిస్తే, రాష్ట్రంలో ప్రతి కాంగ్రెస్‌వాడు ఒక మోహనరంగాగా [illegible]. అల్లూరు శాసనసభ్యుడు డాక్టర్ వి. సుందరరామిరెడ్డి ప్రసంగిస్తూ తెలుగుదేశం ప్రభుత్వంలో శాంతిభద్రతలు వ్యగ్రమయ్యాయని, రేపల్లె మండలాధ్యక్షుడు లక్ష్మయ్యనాయుడుగారి పీక కోసుకువేస్తే పోలీస్ పట్టించుకోలేదని కొడవలూరు సర్పంచ్‌ను నిష్కారణంగా అరెస్టుచేసి జైల్లో పెట్టారని, నెల్లూరులో కూడా విజయవాడ పరిస్థితులు నెలకొనే ప్రమాదానికి దారితీస్తున్నారని తానప్పుడే అధికారి ఎస్. పి. ని హెచ్చరించి వస్తున్నానని తీవ్రఆవేశంతోనే చెప్పారు.

శ్రీ తాళ్లపాక ఆదిమూర్తి ప్రభృతులు అనేకమంది మాట్లాడారు.

* * *

విజయవాడ శాసనసభ్యుడు శ్రీ వంగవీటి మోహనరంగారావు దారుణహత్య సంఘటన పట్ల నెల్లూరుజిల్లా చాలా తీవ్రంగా ప్రతిస్పందించింది 27 తేది రాత్రి కాంగ్రెస్ పిలుపు ఇచ్చిన బంద్ జరిగిన తీరు.ఈ హత్యను జిల్లా మొత్తం ఏకకంఠంతో నిరసించిందా అన్న అభిప్రాయం కల్గించింది. తెలుగుదేశం ప్రభుత్వం పచ్చిన తర్వాత బంద్‌లు, రాస్తా రోకోలు మంచినీళ్ళ ప్రాయమైపోయాయి. ప్రజలూ వాటికిజాగా అలవాటుపడ్డారు. అయితే ఆ బంద్ లు మధ్యాహ్నంవరకు అంగళ్ళు మూయడంతో తీరిపోయేవి. టౌనాలలోనపు మండల కేంద్రాలు. గ్రామాలలో దాని ప్రభావం కన్పించేదికాదు. కాని 27 తేది మాత్రం జిల్లా మొత్తంలో పౌరజీవితం ఎక్కడిదక్కడ నిల్చిపోయింది.

ప్రజలే స్వచ్ఛందంగా బంద్ పాటించారు. దానిఫలితంగాకార్యకర్తల ప్రమేయం లేకుండానే సాయంత్రం 6 గంటల వరకు ఎక్కడా ఒక్క చిన్న బంకు తెరవలేదు; వాహనాల రాకపోకలు తిరగలేదు.

నెల్లూరుపట్టణంలో పేటలన్నీ జనసమూహంతో నిండిపోయి కన్పించాయి. 144 సెక్షన్ విధించి, పోలీసులు తరచు లాఠీలు ఝళిపిస్తున్నా పదిమంది జనం గుంపులు గుంపులుగా రోడ్లలో నిలబడ్డారు. ప్రజల నుంచి ప్రోత్సాహం ఎదురు కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఉత్సాహంగా బంద్‌నిర్వహించారు. ఆఫీసులు, అంగళ్ళు, సినిమాహాళ్ళు వాటంతట అవే మూతపడిపోయాయి. మాధవ్ థియేటర్ దగ్గర మాత్రం కొద్దిగా రభస జరిగింది. హాలు ముందు కట్టిన శ్రీకృష్ణ కటౌట్‌ను తొలగించమని కొందరు యువకులు అడిగారు; హాలు సిబ్బంది కొద్దిసేపు తటపటాయించారు; దానితో దానికి నిప్పంటించారు. పోలీసులువచ్చి గుంపునుచెదరగొట్టి, మంటలు ఆర్పింది. తెలుగుదేశంఆఫీసుపై ఒకగుంపు పడి కుర్చీలు విరగ్గొట్టి, కాగితాలు చింపి పారేసింది. ఉదయం కొందరు ఆందోళనకారులు ఆర్. టి. సి. డిపోలో బస్సులపై పెట్రోలు పోశారటగాని, తగలబెట్టబోతే సిబ్బంది వారిని తరిమేశారు. ఈ సంఘటనలు మినహా హింసకు తావులేకుండా చూశారు. యువకుల కోపాన్ని ఆవేశాన్ని అదుపులో వుంచారు నాయకులు.

జె కె రెడ్డి, ఆనం సంజీవరెడ్డి, కె వి సుబ్బారెడ్డి తదితరులంతా టౌనంతా తిరుగుతూ బంద్‌ను పర్యవేక్షించారు. సి వి శేషారెడ్డి సాయంత్రం వరకు కలెక్టరాఫీసు గేటు ఎదుట పద్మాసనం వేసుకుని కూర్చున్నారు. పోలీసులుకూడా అతి జాగ్రత్తతో వ్యవహరించారు.

* * *

కావలిలో పలు ప్రభుత్వ కార్యాలయాలపై దాడి జరిగింది. ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. మునిసిపలాఫీసును ముట్టడించారు. డాక్టర్ ప్రభాకరనాయుడు ఆస్పత్రిపై రాళ్ళురువ్వారు. టౌన్ దేశం అధ్యక్షుడు వి నరసింహం ఇంట్లోదూరి బీభత్సం సృష్టించారు. దిష్టిబొమ్మలదగ్ధం మామూలే!

* * *

గూడూరులో ప్రశాంతంగా జరిగింది బంద్. శ్రీకృష్ణ కటౌట్ ఒకటి తగులబెట్టారు. ఊరేగింపునిర్వహించారు. వెంకటగిరిలో ఎన్టీఆర్ దిష్టిబొమ్మకు శాస్త్రీయంగా దహన సంస్కారాలు చేశారు. కోవూరులో కూడా అదేమాదిరి చేశారు.

దాదాపు అన్నిమండలకేంద్రాలు, పెద్ద గ్రామాలలో బంద్ సమర్థవంతంగా జరిగింది. జిల్లాను సంపూర్ణ బంద్ గ్రహణం ఆవరించిందాఅన్పించింది. ఇటీవల కాలంలో పట్టణాలు, పల్లెలతో సహా ప్రజా జీవితాన్ని ఇంతగా స్తంభింపజేసిన బంద్‌లు చూడలేదు! ★

నూతన సంవత్సర శుభాకాంక్షలు

లక్ష్మీ ఆటో జెరాక్స్

సర్దార్ స్టోర్స్, బజారువీధి_గూడూరు

పూర్తిస్థాయి కంప్యూటర్ పరిజ్ఞానము కల్గి, అన్ని రకముల డాక్యుమెంట్లను క్షణాలలో జెరాక్సు కాపీలు తీసి ఇవ్వబడును, విచ్చేయండి

## దోపిడి?

(6వ పేజీ కొరవ)

లేదు. మునిరత్నంగారు కలెక్టర్‌గా వున్నప్పుడు సింహపురి పబ్లిక్ స్కూలుకు స్థలం ఇవ్వాలని ప్రయత్నించినా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సమ్మతించలేదు. ఆ స్థలంకూడా కొండలు గుట్టలు పెట్టే ఊసరక్షేత్రం!

ఇప్పుడు నారసింహారెడ్డిగారు కోరిన బుజబుజనెల్లూరు స్థలం ఎకరా 4 లక్షలకు పైనే విలువ పలుకుతుంది. వెంకటాచలం దగ్గరకూడా రేట్లు వేలుదాటి లక్షల్లోకి వచ్చాయి. ప్రభుత్వం తమది కావడంతో తామనుకున్న ఏ పనైనా జరిగిపోవాలనే తత్వం నారసింహారెడ్డి గారిలోనేకాదు. తెలుగుదేశం పార్టీలోని ప్రతిఒక్కరిలోనూ వుంది. అందుకు సాక్షాత్తు ఎన్టీఆర్‌కూడా మద్దతు పల్కుతున్నారు. లేకుంటే ముఖ్యమంత్రంతటివారు ఒక వ్యాపారపరమైన విద్యాసంస్థకు ప్రభుత్వభూమి ఇచ్చే విషయమై అధికారికంగా అధికారులపై వత్తిడి తెస్తారా; జాబులు వ్రాస్తారా;

మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో పెరిగి, ఉన్నతులుగా ఎదిగిన సంపన్నులు తమ ఆస్తిలో కొంతభాగం ప్రజాహిత కార్యక్రమాలకు వెచ్చించడం మంచిదే; అయితే ప్రభుత్వ సొమ్ముతో తమపేరుకు పేరుతెచ్చుకోవాలనే తపన మాత్రం ప్రోత్సహించదగిన విషయంకాదు. ★

## జిల్లావార్తలు

(6వ పేజీ కొరవ)

### డిసెంబరు నెలలో నిర్బంధ శిస్తు వసూళ్లా?

ఇందుకూరుపేట మండలం రాముడుపాలెం గ్రామంలో ఎం. ఆర్. ఒ. గారు శిస్తు వసూళ్ళు దగ్గరుండి నిర్బంధంగా జరిపిస్తున్నారట.

దుగరాజపట్నం సముద్రపు నీటితో ఉప్పుమయమై పోవడంవల్ల ఇదారేళ్ళ నుంచి రాముడుపాలెంలో సేద్యం తగ్గిపోయి పడిపోయింది. దాదాపు 500 ఎకరాల మాగాణిలో కరతుమ్మఅడవి పెరుగుతుంది. రైతులు ఇంతకాలం నీరు పెట్టకొని ఇప్పుడిప్పుడే రొయ్యల పెంపకానికి గుంటలు త్రవ్వుకొంటున్నారు.

అసలు సేద్యాలే సక్రమంగా జరగక అల్లాడుతుండే రైతాంగాన్ని ఈ డిసెంబరు నెలలోవచ్చి శిస్తులు కట్టమని ఇబ్బందిపెట్టడం ఏమిన్యాయమని రైతుల ప్రశ్న! ఎంఆర్‌ఒ గారు ఎంతచెప్పినా విన్పించుకోకుండా, వెంబడి పేలా వీధుల్లోకి విసిరేస్తున్నారట! కలెక్టరైనా జోక్యంచేసుకొని తమను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇందుకూరుపేట రెవిన్యూ ఆఫీసు పెద్ద దోపిడికేంద్రమైపోయిందని ఫిర్యాదులొస్తున్నాయి; ప్రజలనుపీడించుకొని తింటునట్లు ఆలజడిగావుంది. కలెక్టరుగారు ఒకచూపు చూడకూడదా? ★

మీ జీవిత భీమా పాలసీ అమలులోలేదా?

సడలింపబడిన నిబంధనల క్రింద వెంటనే పునరుద్ధరించుకోండి

ఈ సదుపాయం 1-12-88 నుండి 28-2-89 వరకు మాత్రమే

రు. 100 గరిష్ఠ పరిమితికి లోబడి - మొత్తం చెల్లించవలసిన వడ్డీ లో 25% మినహాయింపు పొందండి!

అమలులో లేని పట్టాలు - అక్కరకురాని చుట్టాలు!

ఇతర వివరాలకు మీ పట్టా రికార్డువున్న బ్రాంచి వారిని సంప్రదించండి.

Life Insurance Corporation of India
CUDDAPAH DIVISION

# రుచులలో రాజాధిరాజు





# Poorna Bakery

Vijaya Gopalapuram, Nellore-2. (A.P.)

పండుగ కళలతో
మీ ముందుకు వస్తున్నారు
రుచులు, రుచులు
నోరూరించే బ్లాక్ పాస్ట్రీకేక్ ఫ్రెష్ క్రీం
పైనాపిల్ కేక్ జామ్ టర్ట్స్ చాక్లెట్ మూసె
మ్యాంగో మూసె రిచ్ ప్లమ్ కేక్.

మీ అందరికీ మా నూతన సంవత్సర శుభాకాంక్షలు.

నం. 1 షో రూమ్

# పూర్ణా కేక్స్
&
# ఫ్యాన్సీస్

సుబేదారుపేట-నెల్లూరు.

నెల్లూరు టౌను అధీకృత డీలర్లు : అన్నపూర్ణా జనరల్ స్టోర్స్, స్టోన్‌హౌస్‌పేట; వెంకటేశ్వర స్టోర్స్ ఆత్మకూరు బస్టాండు; వెంకటేశ్వర ప్రొవిజన్ స్టోర్స్: రాధాకృష్ణ ఫ్యాన్సీ స్టోర్స్, విజయమహల్ సెంటర్; వాణి జనరల్‌స్టోర్ టౌన్‌హాల్ ఎదురుగా; పూర్ణా క్యాంటీన్, ట్రంకురోడ్; ఇందిరా బేకరి & ప్రొవిజన్స్, ట్రంకురోడ్, పొగతోట; ఎస్. వి జనరల్ స్టోర్స్, నవాబుపేట

నెల్లూరు డిస్ట్రిక్ట్ అధీకృత డీలర్లు : లక్ష్మి బిస్కెట్ సెంటర్, కావలి; వాణి ఫ్యాన్సీస్టోర్సు, గూడూరు; పి. బాషాభాయ్, రాపూరు, పొదలకూరు, నాయుడుపేట; వెంకటేశ్వరా ఫ్యాన్సీ & మెడికల్, కోట; కె వి సుబ్బయ్య, వాకాడు; వేణుస్టోర్సు, వెంకటగిరి; విజయకాంతి ఫ్యాన్సీస్టోర్సు బుచ్చిరెడ్డిపాళెం; దుకాణదార్ అక్బర్‌బాషా, ఉదయగిరి; వెంకటరమణా జనరల్ స్టోర్సు, ఆత్మకూరు; యం. గౌసుబాషా సాహెబ్, వింజమూరు; ఎస్ కె. ముజీబ్ అహమ్మద్, బిట్రగుంట.

ప్రకాశం జిల్లా అధీకృత డీలర్లు : లక్ష్మి బిస్కెట్ కార్నర్, ఒంగోలు; ఎల్. వెంకటేశ్వర్లు, కందుకూరు; వెంకటకృష్ణా ఫ్యాన్సీ & జనరల్స్, కనిగిరి; కేక్స్ 'N' కేక్స్, చీరాల.

చిత్తూరు జిల్లా అధీకృత డీలర్లు : డి. మధుసూదనరెడ్డి, శ్రీకాళహస్తి; ఎస్ వి.ఎస్. జనరల్‌స్టోర్స్, తిరుపతి; హోటల్ మధునివాస్, చిత్తూరు.




జననం : 13-9-1927
మరణం : 19-12-1988

చీదెళ్ళ సుబ్బరామయ్య

# •• శ్రద్ధాంజలి

మా అభివృద్ధి కారకుడు

## చీదెళ్ల సుబ్బరామయ్యగారు

శ్రీరామా రైస్‌మిల్-చెట్టిగుంటరోడ్-నెల్లూరు.

19-12-88 తేది సోమవారం స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు శాంతి చేకూర్చమని భగవంతుని
ప్రార్థిస్తూ, వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమారులు : చీదెళ్ళ వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, రమేష్, సురేష్
కుమార్తెలు : కూరపాటి సుశీలమ్మ, వాకాటి సుజాత, సోమిశెట్టి ఉషారాణి
కోడళ్ళు : సుశీల, సుజాత, శిరీష
అల్లుళ్ళు : కూరపాటి రామారావ్, వాకాటి రాము, సోమిశెట్టి శ్రీనివాసరా
మనుమళ్లు : కిషోర్, వినోద్, రాజేష్
మనుమరాలు : లక్ష్మి